708118601

ప్రబోధ 30

పాప భయంబుపోయె పరిపాటై పోయెను దుష్కృతంబిలన్
శ్రీపతి భక్తి పోయె వివరింపగ లేని దురంత కృత్యముల్
ద్వాపరమయ్యె లోకమున తాపసలోక శరణ్యుడైన ఆ
శ్రీపతి నామ చింతనము చేకుర చేయు సుఖంబు మానవా!

ప్రేమస్వరూపులారా!

రత్నము యొక్క మూల్యమును గుర్తించినప్పుడే దానిని మనము భద్రముగా కాపాడుకొనుటకు తగిన ప్రయత్నము చేస్తాము. అదే విధముగా దైవము యొక్క నామము విలువ గుర్తించుకున్నప్పుడే దానికి తగిన శ్రద్ధాభక్తులను తగిన స్థానమునందు చేర్చుకుంటాము. సర్వాభీష్టములను యిచ్చే దైవత్వమును మనము తగిన స్థానమునందు భద్రపరచుకున్నప్పుడే మానవాభీష్టములు నెరవేర్చుకొని దివ్యమైన, నవ్యమైన, భవ్యమైన దైవత్వమును అనుభవించుటకు అవకాశము వుంటుంటాది. కామధేనువైనా మెడకు త్రాడు కట్టి గూటమునకు కట్టివేసినప్పుడే అది మనకు స్వాధీనములో వుంటుంది. సర్వాభీష్టములను అనుగ్రహించే దైవము కూడను కామధేనువు స్వరూపమే. అట్టి దైవమును నామమనే ఒక త్రాడుతో కట్టి దేనికి కట్టివేయాలి, నాలుక అనే గూటమునకు కట్టివేసినప్పుడే దైవము మన యొక్క స్వాధీనము నందు వుంటాడు. నామము లందు రెండు విధములైన నామములు కలవు. వీనిని అనేక విధములుగా కీర్తిస్తుంటారు భక్తులు.

వీనినే కీర్తనమని, సంకీర్తనమని రెండు విధములు. కీర్తన అనగా కీర్తించే సాధకుని మాత్రమే తరింప చేస్తుంది. సంకీర్తన అనగా లోకమునను గ్రహిస్తుంది. ఈ కీర్తన యందు గుణాకీర్తన మొదటిది. భగవంతుని గుణాగణాములను వర్ణించటము, కీర్తించటము. రెండవది భావకీర్తన. ఈ భావములు శాంతభావము చేతను, సఖ్య భావము చేతను, అనురాగ భావము చేతను, వాత్సల్య భావము చేతను, మధుర భావము చేతను భగవంతుని కీర్తించటము. మూడవది లీలా సంకీర్తనము. వీనిని అష్టపదులుగను, ఆటపాటల చేత భగవంతుని యొక్క లీలలను, క్రీడలను వర్ణించుకుంటూ పోవటం. రాసక్రీడలను కూడను వర్ణించటము వుంటుంటాది. నాల్గవది నామ సంకీర్తనము. ఈ అన్నింటి కంటె నామ సంకీర్తనము చాలా ఉత్తమమైనది. అయితే మనము గుణాసంకీర్తన, భావసంకీర్తన, లీలాసంకీర్తన, నామ సంకీర్తన అన్నింటి యందు మనము నిత్యము యీ సంకీర్తనలతో ఆనందమును

708118602

అనుభవిస్తున్నాము. ఈ నామము అనగా నా-అ-మ- యీ మూడు అక్షరముల చేతనే నామము ఏర్పడుతున్నాది.

ఈ సంకీర్తనము సప్తస్వరములతో కూడినది. కనుక సంఖ్యాశాస్త్రమును బట్టి మనము విచారించగా నా-అ-మ. 'నా' అనగా జీరో ఏమీలేనిది. 'అ' దీనికి రెండు సంఖ్య. 'మ' దీనికి ఐదు సంఖ్య. కనుక 0+2+5=7 అవుతుంది. దీనినే సప్తస్వరములుగా అనుభవించుకుంటూ సరిగమ పదని అనే స్వరములతో కూర్చుతూ వచ్చారు. కనుక ఆనాటి రాసక్రీడల యందు యీ సరిగమ పదని ల తత్వము యిముడ్చుకొని భావరాగములను చేర్చుకొని తాళ మృదంగముల చేత వారు కీర్తించుచూవచ్చిరి. వారు ప్రప్రథమములో భగవంతుని గురించి భగవంతుని ప్రబోధించి యీ సప్తస్వరములను లీనము గావించుకొని రాగ తాళ భావ సంకీర్తనల చేత తన్మయత్వులై, మత్తులై, ఉన్మత్తులై కేవలము దైవముతో చేరిన సన్నివేశమిది. వారు ప్రప్రథమములో భగవంతుని ప్రార్థించినది

రార వేణుగోప బాల - రాజిత సద్గుణా గుణ శీలా నందగోపాలా
నీవెందు రావేలా నేనెందు పోజాల సదలో మదిలో ముదములలర
మా ఎదురుగ నిలువర ॥రార॥

తిరిగి దీనికి స్వరములు వేస్తూ

సరిగమ పదనిస ... సదపమగరిస రిసదనిసస

యీ విధముగా స్వర బద్ధమైన రాగము చేతను, తాళము చేతను కీర్తింపబడినది కనుక దీనికి సంకీర్తన అని యీ సంకీర్తన ద్వారా జగత్తంత కూడను కళ్యాణమయమై పోయి జగత్తునకే క్షేమము చేకూర్చేదిగా నిరూపిస్తూ వచ్చారు.

ఇదే విధముగనే రామనామమునకు కూడను సప్తస్వరముల చేత యేర్పడినవనే సత్యాన్ని జగత్తునకు ప్రకటిస్తూ వచ్చారు. ఇక్కడ ర, అ, మ. ఈ ర అనేది తేజ్ తత్వముతో చేరింది. మ అనేది త్వమ్ అనే పదార్థముతో కూడినది. ఈ రా అనేది రెండు సంఖ్య. మ అనే అక్షరము సంఖ్య ఐదు. ఇది కూడను ఏడు.. కనుకనే సప్త స్వరములు, సప్త ద్వీపములు, సప్త సముద్రములు, సప్త వర్ణములు. దీనిని పురస్కరించుకొనియే సప్తాహములు చేస్తూ వచ్చారు ప్రజలు. సప్త ఋషులు కూడను యీ సప్త స్వరముల యందే లీనమై వున్నారు. లోకమునకు ఆధారభూతమై వున్నవి అగ్ని సూర్య చంద్రాదులు. ఈ మూడు కూడను మూడు విధములైన బీజాక్షరములతో కూడినవి. అగ్నికి బీజాక్షరము 'ర'. సూర్యునికి బీజాక్షరము 'అ'. చంద్రుని బీజాక్షరము 'మ'. కనుక యీ ర అ మ అనేవి కేవలము అగ్నిసూర్యచంద్రుల యొక్క స్వరూపమే. ఎట్టి నాస్తికుడైనా, యాస్తికుడైనా, ఆస్తికుడైనా, ఆస్తిక నాస్తికుడైనా అగ్ని

708118603

సూర్య చంద్రాదులు లేరని వాదించుటకు వీలులేదు. వారి వాదమునే మనము ఆధారము చేసుకొని విచారించినప్పుడు మానవుని సంయోగము చేతనే సృష్టి యేర్పడుతున్నదని వారి వాదము. మానవుని యొక్క సంయోగము లేక సృష్టి జరుగుట లేదు. దీనికి ప్రత్యేకమైన భగవంతుడు లేడు అని వారి వాదము. మంచిదే. దీనిని కూడను అంగీకరించవలసినదే. అయితే యీ అగ్నికి తల్లి తండ్రులెవరు? అగ్నిని సమీపించినంతనే మనము దహించుకొని పోతుండగా యిలాంటి అగ్నికంటె అనంతమైన శక్తి కల్గిన వారే యీ అగ్నికి తల్లితండ్రులుగా వుండాలి కదా! ఎన్నో కోట్ల మైళ్ళ దూరములో నున్న సూర్యుని చూచినంతనే మన మెన్నో విధముల తాపములతో బాధపడుతున్నాము. ఇలాంటి ప్రకాశముతో కూడిన సూర్యుని తల్లితండ్రులు యింకెంత ప్రకాశవంతమై వుండాలి. రెండు లక్షల నలభై ఎనిమిది వేల మైళ్ళ దూరములో వున్న యీ చంద్రుని యొక్క చల్లదనము, మనము యింత దూరములో వున్నప్పుడే యీ హాయిని, యీ ఆనందమును మనము అనుభవిస్తున్నాము. ఇట్టి చంద్రునికి కూడను తల్లితండ్రులు వుండాలి. వీరు మరింత చల్లదనం అయినవారుగా వుండాలి కదా కనుక అగ్నికంటె ప్రకాశవంతమైన, సూర్యునికంటె దేదీప్యమానమైన తేజస్సు గల్గినవారు, చంద్రుని కంటె అతి చల్లదనం కల్గినవారు ఎవరో వుండి వుంటారు, వారెవరు? అతనే భగవంతుడు.

కనుక నిత్యనిర్మల నిస్వార్థమైన దైవత్వాన్ని గుర్తించటానికి, నిత్యసత్య నిర్మల తత్వమైన ఆనంద తత్వాన్ని విచారించటానికి మానవత్వంలో అంత తెలివితేటలు అభివృద్ధి గావటం లేదు. ఇట్టి నామతత్వము చాలా పవిత్రమైనది. చాలా దివ్యమైనది. రామనామము చేత లేక భగవన్నామము చేత విషము కూడను అమృతముగా మారిపోతుంది. దీనికి ప్రత్యక్ష సాక్షి మీరా! విషమయమైన పాలు త్రాగుతూ కృష్ణా అని నామము స్మరించింది ఆ పాలు అమృతమయముగా మారి పోయాయి. కనుక దైవనామము యొక్క పవిత్రమును గాని, శక్తి సామర్థ్యములను గాని అందరూ గుర్తించలేరు. కనుక యిట్టి నామతత్వాన్ని మనం గుర్తించటానికి తగిన విచారణ చేయాలి. ఇది యే విధంగా చేయాలంటె త్రికరణ శుద్ధితో గావించాలి. మాటతో ఉచ్ఛరించే నామమును మనసుతో చింతించాలి. మనస్సుతో చింతించి మాటతో ఉచ్ఛరించే నామమునకు లయబద్ధముగా తాళము వేయాలి. అదే త్రికరణ శుద్ధి. త్రికరణ శుద్ధి అనగా మనస్సు, వాక్కు, కాయము యీ మూడింటి ఏకత్వమే త్రికరణ శుద్ధి. కనుక మనము భగవన్నామమును ఉచ్ఛరించే సమయములో ఏదో కేవలము రాగ తాళ భావములను మాత్రమే మనము గుర్తించక మన హృదయమునందు ఆ పవిత్రమైన దివ్య భగవత్ తత్వాన్ని కూడను చక్కగా విచారించాలి. చిత్తశుద్ధియే లేకుండ

708118604

న మన భావము నేమాత్రము కూడను సరైన పవిత్రములో మనము అనుభవించలేము. ఎటువంటి గాయకుడైనప్పటికిని నారదతుంబురాదులైనప్పటికిని భావశుద్ధి లేక యీ గానము కళగా మారదు. ఇందులో మాధుర్యము యేర్పడదు. కనుకనే యీ భావరాగతాళములనేవి మానసికముగా వాక్కుతో సరైన దీనిని చేకూర్చి దీనిని ఉచ్చరించినప్పుడే యిది మధురమైన ఆనందాన్ని అందిస్తుంది. కేవలము మాధుర్యము నందించుటమే కాదు మానవత్వాన్ని దైవత్వంగా కూడను మార్చ కలుగుతుంది. మానవుడనగా నమ్మకము గలవాడు అని దీని అర్థము. ఈ నమ్మకమును మనము ఏ రీతిగా బలపరచుకోవచ్చును? నమ్మిన దానిని ఆచరణలో పెట్టినప్పుడే యీ నమ్మకము బలపడిపోతుంది. ఎంత ఆచరణలో పెడతామో అంతయీ నమ్మకము అభివృద్ధి అవుతుంది.

జీవితము చాలా విలువైనది. చాలా పవిత్రమైనది. జీవించ తగినది. దీనికొక లక్ష్యము వుందని మనము నమ్మాలి. ఈ నమ్మకమే లేకుండిన ఆత్మవిశ్వాసమే మనకు కుదరదు. ఆత్మవిశ్వాసము లేనివారికి అన్నీ సందేహములే. ఈ సందేహములున్నవానికి యేమాత్రం శాంతి కలుగదు. శాంతి లేని జీవితము యీ జగత్తులో వ్యర్థము. తనను తాను నమ్మక, దైవమును నమ్మలేని వాని జీవితము వ్యర్థమనే చెప్పవచ్చును. దైవముపైన తనపైన తనకు గాఢమైన గాఢమైన విశ్వాసము కలవాడే పవిత్రమైన జీవితమును అనుభవించగలడు. Faith in ourselves Faith in GOD. This is the secreet of greatness. యిలాంటి తత్వాన్ని మనము మొట్టమొదట గుర్తించాలి.

నామంచేత నామిని మనం పొందవచ్చు. నామి రూపము. పేరును మనం సంపాదించిన రూపాన్ని మనం సాధించవచ్చును. జగత్తంతయూ కూడను రూపనామముల చేతనే కూడి వుంది. ఏ పదార్థముగాని, ఏ వ్యక్తిగాని, ఏ విషయముగాని రూపనామములు లేక వుండుటకు వీలుకాదు. కనుక యీ నామము నాధారం చేసుకున్న రూపము ఏ ప్రదేశము నందున్నప్పటికి మనము వశము చేసుకోవచ్చును. కేవలము గుణగణములు వర్ణించుటకంటే, తనయొక్క లీలలు కేవలము గానము చేయుటకంటె, అతనియొక్క తత్వములను అతనియొక్క భావములను మనము కీర్తించుటకంటె అతని నామమునే మనము ఉచ్ఛరించుటము అత్యంత పవిత్రమైనది. దయామయా అని వర్ణించినప్పుడు దయామయు లెంతమందో వుండవచ్చును లోకములో. లీలామానుష విగ్రహుడు అంటుంటే లీలామానుష విగ్రహులు కెంతమందో వుండవచ్చును లోకములో. కనుక యీ లీలలను గాని, ఆ గుణములనుగాని, ఆయొక్క చేష్టలనుగాని మనము వర్ణించటం చేత కేవలము తాత్కాలికమైన మానసికానందమును అందుకోవచ్చునేగాని భగవంతుని సాక్షాత్ నామాన్నే ఉచ్ఛరించటంచేత అతనియందే మనము లీనమైపోవచ్చును.

708118605

కనుక కీర్తనము కంటె సంకీర్తనయందు మనము పాల్గొనటము చాలా మంచిది. మనము ఏకాంతములో కూర్చుని దైవాన్ని కీర్తించి ఏదో మనకు మనము ఆనందాన్ని అనుభవించవచ్చును. సామాజిక ప్రార్థనలు మనము అనుభవించాలి. అందించాలి. అభివృద్ధిగావించాలి. దీనిని ప్రప్రథమములో సామాజిక సంకీర్తనను ప్రారంభించిన వారు గురునానక్. ఈ విధమైన సామాజిక కీర్తన చేత మానవులందరిని తరింపచేయవచ్చుని విశ్వసిస్తూ వచ్చాడు. ఏకోవసి సర్వభూతాంతరాత్మ అన్నట్లు అందరియందు ఒక నామము ఒక్క పర్యాయం ఉచ్చరించినప్పుడు దైవత్వమనే ప్రకాశము అందరియందు వెలుగుతుంది. బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి బ్రహ్మతత్వాన్ని గుర్తించినవాడు బ్రహ్మనే కాగలడు. అదే విధముగా నామసంకీర్తనము చేత జీవితం గడిపిన వాడు నామిగా మారగలడు.

మహాదుష్టుడైన, దుర్మార్గుడైన రత్నాకరుడు కూడను వాల్మీకములో కూర్చుని రామ, రామ, రామ అని రామ నామము చింతించటం చేత రాముని యొక్క తేజస్సు యీ వాల్మీకి ముఖములో ప్రతిబింబించింది. ఈ రామ కరుణా తేజమంతా కూడను వాల్మీకి ముఖమునందే ఆవిర్భవించింది. వాల్మీకి తేజోమయ స్వరూపుడుగా ప్రకాశించాడు. ఆ ప్రకాశమునందే రామాయణము ఉద్భవించింది. నిరంతరము భగవత్ చింతన చేసుకొనే మోజస్ యితను కూడను నిరంతరము భగవచ్చింతన చేయటం చేత యీ మోజస్ నందు కూడను భగవత్తేజము పుట్టిపడింది. రాక్షస వంశములో పుట్టవించిన ప్రహ్లాదుడు నిరంతరము నారాయణా, నారాయణా అని యీ నారాయణ చింతనే చేతనే అతని రూపము తేజోమయముగా మారిపోయింది. కనుక నామచింతన అనేది కేవలము ఒక తాత్కాలిక ఆనందమును మాత్రమే అందించునది కాదు. శాశ్వతమైన, నిత్యమైన, సత్యమైన నిరంతర ఆనందము చేకూర్చేది నామము. దీనిని తాత్కాలికముగా మనము emotion అని చెప్పవచ్చును. excitement అని చెప్పవచ్చును. కాని అది సరైన పదములు కావు. అయితే యీ నామమును సామాజిక సంకీర్తనగా మనము చేయునప్పుడు సమాజముపై దృష్టిని మనము యిముడ్చుకోవాలి. అందరూ కూడా దీనిని అనుసరించే సులభ మార్గములో వుండాలి. ఏదో నీ శృతిని, నీ యొక్క రాగమును, నీ యొక్క భావమును మాత్రమే నీవు స్వార్థముగా అనుభవించటము మంచిది కాదు. అనేక మంది కూడినపుడు అందరూ కూడను దీనిని వుచ్చరించటానికి సులభమైన మార్గములో మనము ఆ యొక్క నామమును పలకాలి.

ఇతరులు అనుసరించలేని పాటలు నీవు పాడుతూ వస్తే యితరులు ఎవ్వరు అందుకోలేని నామమును నీవు వుచ్చరిస్తే అది కేవలము చప్పిడిగా వుంటుంది. ఉత్సాహము, ఉల్లాసము అందులో ఆవిర్భవించదు. ఇతరులు దీనిని అనుసరించలేని స్థితియందు వారి మనసులు అనేకరకములుగా మారిపోతూ వుంటాయి. అలాంటి అవకాశమును మనము అందించరాదు. అందు

యేకోన్ముఖులై ఒక్కతూరి నామము చేసినప్పుడు ఎంత దివ్యమైన ఆనందము మనలో ఆవిర్భవిస్తుంది. ఎంత చైతన్యము మనలో ఉద్భవిస్తుంది. చాలా మందికి యీ సమావేశముల లోపల వేలాది ప్రజలు కూడినప్పుడు ఎలాంటి నామము చెప్పాలి. ఎలాంటి కీర్తన చేయాలి అనేది యేమాత్రము తెలియదు. తనకు నచ్చిన దానిని మాత్రమే తాను చెప్పగలడు గాని పరులకు నచ్చిన దానిని తాను చెప్పలేడు. తనకు నచ్చినట్లుగా తాను గానం చేసుకోవాలంటే ఏకాంతముగా రూములో గానం చేసుకోవచ్చును. కాని సమావేశములో మాత్రం సరైన రీతిగా యితరులకు అందించి తాను అందుకొని ఆనందించే నామాన్ని మాత్రమే తాను వుపయోగపెట్టాలి. సామాజిక భజనలయందు అనేక విధములుగా కొన్ని మనము నేర్చుకోవలసినవి వున్నాయి.

కీర్తన గానించే సమయంలోపల మనము ఆలాపనలు అధికముగా చేయవచ్చును. కాని సామాజిక భజనలయందు యీ ఆలాపనలు యేమాత్రం పనికిరావు. కనుక యీ కీర్తను సంకీర్తనగా మార్చుకోవాలని అనుకున్నప్పుడు కేవలము ఒక్క నామము మాత్రమే మనకు అక్కడ వినిపించాలి. ఈ నాడు ప్రపంచమంతటా నామసంకీర్తన - అఖండ భజన అని పెట్టుకున్నారు. ఇది ఒక వ్యక్తి నిమిత్తమై యేర్పడినది కాదు. ఇది ఒక్క దేశమునకు మాత్రమే సంబంధించినది కాదు. ఇది కేవలము ఒక సమాజమునకు మాత్రమే సంబంధించినది కాదు. యావత్ప్రపంచమునకు సంబంధించినది. మనము గానించే ప్రతి శబ్దము కూడను విద్యుత్ తరంగములలో లీనమై పోతుంది. యీ విద్యుత్ తరంగములంతా కూడను సర్వత్రా వ్యాపించి పోతున్నాయి. ప్రపంచమంతా యిది ఆవరిస్తుంది. తద్వారా వాతావరణం పవిత్రమై పోతుంది. ఆ వాతావరణమునే మనం తీసుకోటం చేత మన హృదయం కూడను నిర్మలమై పోతుంది. ఈ నామసంకీర్తన యిచ్చిపుచ్చుకునే ఆత్మ సంబంధము. ఇది అన్యోన్య ఆశ్రయమైనదిగా వుండాలి. అవినాభావ సంబంధమైనదిగా వుండాలి. నీవు ఎట్టి భావముతో వుచ్చరిస్తున్నావో అదే దీనిని అనుసరించే వారి భావములు కూడను అదే పవిత్రమైన స్థితిలో వుంటుండాలి. మన జీవితానికి మూలకారణము కూడను యోచించాలి. మనము ఎట్టి శబ్దమును వుచ్చరింతుమో అట్టి శబ్ద తరంగములే వాయువునందు లీనమవుతాయి. అవియే ether అనే స్థానములో విద్యుత్ తరంగములుగా చేరిపోతాయి. మనిషి మరణించినా యీ శబ్దములు యేమాత్రము మార్పు చెందవు. ఇట్టి శాశ్వతమైన, నిత్యమైన, సత్యమైనవి యీ తరంగములు. ఈ నాడు ఎక్కడ చూచినా దుశ్శబ్దముల చేత నిండి వుంటున్నది వాతావరణము. కనుకనే దుర్భావములు అభివృద్ధియై పోతున్నాయి. దుర్భావముల చేత దుశ్చేష్టలు అభివృద్ధి అవుతున్నాయి. మానవుడనగా కేవలము నడతలతో కూడిన స్వరూపము. నడతలు సరిగా వుంటున్నప్పుడే మానవత్వము సరిగా అభివృద్ధి గావిస్తూ వుంటుంది. కనుక మనము యెట్టి శబ్దము గానింతుమో

అట్టి తరంగముల చేత జగత్తంతయు ప్రశాంతమైన రూపముగా తీర్చిదిద్దుతుంది.

ఒక చక్కని ఉదాహరణము. ఎట్టిమంట మనము వేస్తామో అట్టి పొగనే వస్తుంది. ఎట్టిపొగ వస్తుందో అట్టి మేఘములుగా రూపొందుతుంది. ఎట్టి మేఘములో అట్టి వర్షము కురుస్తుంది. ఎట్టి వర్షమో అట్టి పంట పండుతుంది. ఎట్టి పంటనో అట్టి వంట. ఎట్టి వంటనో అట్టి బుద్ధి. కనుక మన బుద్ధి మనము చేసిన కర్మలపైన ఆధారపడి వుంటుంది. దీనిని బట్టియే బుద్ధిః కర్మానుసారిణీ అన్నారు. మన కర్మలు సత్కర్మలుగా మనము ఆచరించినప్పుడు సద్భావములతో చింతించినప్పుడు సత్ఫలితమే మనకు కనిపిస్తుంది. కనుక యద్భావం తద్భవతి. మన భావములు పరిశుద్ధమైనవిగను, పవిత్రమైనవిగను అభివృద్ధి గావించుకోవాలి. ఈ నామోచ్ఛారణ చాలా దివ్యమైనది. ఈ నామముతో రూపమును కూడను మరచవచ్చును. ఆనంద సన్నివేశములో మనము లీనము కావచ్చును. తనకు తానే తన్మయత్వుడు కావచ్చును. ఉన్మత్తులు కావచ్చును. తాను మాధుర్యమైన తత్వమును అనుభవింపవచ్చును. ఇదియే సమాధిస్థితి అన్నారు. ఇటువంటి సమాధిస్థితి మనకు లభించాలంటే మనము చేసే కర్మలయందే వుంటున్నది.

కనుక నామసంకీర్తన అనేది కేవలం యేదో ఒక భజనగా మనము భావించి ఆకాలాన్ని మాత్రం సంతృప్తి పరచుకునే నిమిత్తమై మనము పూనుకోరాదు. వేలాదిప్రజలు చేరినప్పుడు అందరికీ అందుబాటులో, అనుకూలముగా, సరైన సులభ మార్గములో వుండే నామాలను మాత్రమే మనము వుచ్ఛరించాలి. ఈ నామము పాడుతూ వుంటే తమకు తామే దేహములు చైతన్యములో ఉల్లాసితలూగాలి. ఏదో నిద్రపోయే రీతిగా మనము స్లోగా పాడుతుంటే ఆ సమాజం కూడను తమోగుణములో మునిగిపోతుంది. కనుక భారతీయుల సంకీర్తనం చాలా పవిత్రమైనది. భారతము అంటే మీకనేక పర్యాయములు చెప్పాను. భా, ర, త అనే మూడక్షరములతో కూడినది. 'భా' అనగా భావము, 'ర' అనగా రాగము. 'త' అనగా తాళము. భావరాగ తాళ సమ్మిళితమైనదే భారతము. భావముతో, నోటితో రాగముతో, తాళము వేస్తుంటే తమకు తామే తన్మయత్వులుగా మారిపోవాలి. అందరి హృదయములు ఒక్కచోట కూడి, అందరి వాక్కు ఒక్క శృతితో చేరి అందరి తాళములు ఒక్క లయగా పడినప్పుడు యెంత ఆనందముగా వుంటుంది. ఇదే నిజమైన చైతన్యస్వరూపము. మన యింద్రియముల యొక్క ఆనందము, మన యొక్క రాగము, మన యొక్క స్వరమే మనము తీసుకుంటే యిది కేవలము శుద్ధ స్వార్థముగా రూపొందుతుంది. కనుక యీ మమత్వాన్ని దూరం చేయాలి. సర్వమానవత్వాన్ని ఏకం గావించాలి. ఈ విధమైన ఏకత్వము చేత యీ దివ్యత్వమును మనము అనుభవించవచ్చు. కనుక యీ unityగా మనం చేసే సంకీర్తన అభివృద్ధి గావించాలి. ఎక్కడ unity వుంటుందో అక్కడ purity వుంటుంది.

708118608

ఎక్కడ purity వుండునో అక్కడ Divinity వచ్చి చేరిపోతుంది. కనుక మనము unity లేకపోతే purity యేమాత్రం సాధించలేము. ఆ unity యేమిటి? భావములో unity రాగములో unity. తాళములో unity గా వుండాలి. ఇదే త్రికరణ శుద్ధి. ఈ త్రికరణ శుద్ధి చేతనే త్రిమూర్త్యాత్మక స్వరూపాన్ని మనము వశము చేసుకోవచ్చును. త్రికరణ శుద్ధి అన్ని విధములైన దివ్యత్వాన్ని కూడను సాధించగలదు. కనుకనే

త్రిగుణం త్రిదళాకారం త్రినేత్రంచ త్రియాయుధమ్
త్రిజన్మపాప సంహారం ఏకబిల్వం శివార్పణమ్

ఆ హృదయమనేది భగవదర్పితము గావించుకున్నప్పుడు యీ త్రిగుణములు, త్రికాలములు, త్రిలోకములు కూడను ఏకత్వంగా మారిపోతాయి.

స్వార్థాన్ని త్యాగము చేయాలి. పరార్థమును ప్రవేశపెట్టాలి. మమత్వాన్ని త్యజించాలి. దివ్యత్వములో లీనం కావాలి. ఇదే నిజమైన నామసంకీర్తన సారము. కనుక సామాజిక భజన అందరికీ సంబంధించినది. ఒక్క వ్యక్తికి మాత్రమే సంబంధించినది కాదు. ఈ విశాల భావమును మీరు దృష్టియందుంచుకొని సంకీర్తనలు చేయటానికి మీరు పూనుకోవాలి. నామ సంకీర్తన మాత్రమే ప్రధానంగా లక్ష్యంగా తీసుకోండి. గుణ సంకీర్తన యేదో కొన్ని విధములైన అనుమానములకు అవకాశము నందించవచ్చు. కరుణామయుడు అని నామం మనం చెప్పవచ్చు. కొందరికి అందులో అనుమానం ప్రారంభం కావచ్చును. భగవంతుడు కరుణామయుడైనప్పుడు నా బాధలు ఎందుకు తీర్చటం లేదు అని సందేహం రావచ్చును. కరుణామయుడైనప్పుడు ఏ విధమైన మార్గములోనైనా కరుణయే ప్రవహించాలి కదా! ఈ కరుణామయుడైన స్థానంలో కాఠిన్యము ఎందుకు ప్రవేశించాలని సందేహము కలగవచ్చును. కనుక యీ గుణములయందు కొన్ని కొన్ని మార్పులు కూర్చుట వుంటుంటాయి. ఈ లీలలయందు కూడను కొన్ని సమయ సందర్భములను అనుసరించి కొన్ని మార్పులు చెందుతూ వుంటాయి. వారి వారి స్థితి, గతి, మతిని బట్టి లీలలు మారుతూ వుంటాయి. భావములు కూడను అంతే. స్థితి గతి మతిని బట్టి మారుతూ వుంటాయి. ఇవి దేశ కాల పరిస్థితుల ప్రభావాలకు కూడా సరి అవుతూ వుంటాయి. కాని నామములో యేమాత్రము మార్పు వుండదు

కనుక నామతత్వాన్ని మనం హృదయమునందు ప్రతిష్ఠింప చేసుకుని నామకోసము మనము ప్రాకులాడుతూ దివ్యమైన భావముతో మనము యీ సంకీర్తన గావించాలి. కనుకనే దీనిని సంయక్ కీర్తనం అన్నారు- మెత్తగా, free గా, మనము ఆశించిన రీతిగా దీనిని సంకీర్తన గావించాలి. నా యొక్క గొంతు ఆ స్వరానికి సరిపోతుందా లేదా అనే దానిపై లక్ష్యము పెట్టకూడదు. తాళమునకు సరిగా కలుస్తుందా లేదా అని మనము తాళము మీదకి మనసు పోనివ్వ

కూడదు. మన భావము శుద్ధిగా వుంటే రాగ తాళములు రెండూ చక్కగా చేరి పోతాయి. మనస్సును divide చేసుకునే లోపున అక్కడ enmity ప్రారంభమౌతుంది. కనుక యిక్కడ divide చేయ కూడదు divine చెయ్యాలి. ఈ divide చేసినప్పుడు చాలావరకు మార్పు కలుగుతుంది. ఈ divide చేయకుండా వుండటానికి కేవలము భావాన్ని విస్తృత పరచుకోవాలి. వస్త్రంలో అనేక దారములు చేరి వుంటున్నాయి. ఒక్కొక్క దానిని ప్రత్యేకంగా తీసుకున్నప్పుడు రెండు వేళ్లతో దానిని త్రుంచ వచ్చు. కానీ అన్ని దారాలు చేరినప్పుడు ఎంత భద్రంగా వుంటాయి. కనుక మన భావములు రాగ ముపైన, తాళముపైన, శృతిపైన, ఆడియన్సుపైన డివైడ్ చేస్తే అన్నివిధాలా బలహీనమై పోతుంది.

నీ హృదయములోపల నామిని చిత్రించుకో. నామాన్ని ఉచ్ఛరించు.

చిత్రించుకున్న నామిని, ఉచ్ఛరించే నామముతో చేరినప్పుడే యీ ఆనందమనే ఉల్లాసము ఏర్ప డుతుంది. సంకీర్తన అందరి హృదయాల్ని మరిపించాలి. మురిపించాలి. కనుక మురిపించి, మర పించి, తరింప చేసేదే యీ సంకీర్తనము. ఇలాంటి సంకీర్తనచేత జగత్తంతయూ కూడను పవిత్రమైన వాతావరణము తో నింపాలి. ఆవాతావరణములో గాలి ఎలాంటి వారు పీల్చుకున్నా వారి హృదయంలో ఆనందం అభివృద్ధి కావాలి. అట్టి ఆనందమును ప్రవేశింపజేసి అందించేదే నామ చింతనం. అట్టి ఆనందమునే అందించలేని భగవన్నామము ఎందులకు? అనగా ఏక త్వముతో కూడి వుండాలి. అనేకత్వములోని యేకత్వమును నిరూపించాలి. కనుకనే

నిత్యానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాది లక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షి భూతం
భావాతీతం త్రిగుణరహితం....

ఇలాంటి ఏకత్వాన్ని మురిపించేది, దేహాన్ని మరపించేది, జగత్తులో లీనమయ్యే నామాన్ని మనం వృద్ధిం చి యీనాడు 24గంటలు దీనికి అఖండ భజన అని పేరుపెట్టారు. కానీ యిది అఖండ భజన కాదు ఇది ఖండ భజనే. సామాజికముగా యిది ఖండ భజనే అయినప్పటికిని మనజీవితములో అఖండ భజనగా రూపొందింప చేసుకోవాలి. దివ్యమైన ప్రపంచమంతా అగ్నిసూర్యచంద్రాదులతో నిండి నది. ఈ అగ్నిసూర్య చంద్రాదుల బీజాక్షరమైనది యీ రామ మంత్రము. కనుక యీ అగ్ని పాపముల ను భస్మం చేస్తుంది. సూర్యుడు అజ్ఞానాంధకారము రూపుమాపుతాడు. చంద్రుని చల్లదనము మన తాపమును చల్లారుస్తుంది. కనుక పాపము, అజ్ఞానము, తాపము దూరము గావించేది యీ రామ నామము. మన జన్మకు మూలకారణమే తాపము, పాపము. ఈ రెండింటికి మూలకారణము అజ్ఞానము. కనుక అజ్ఞానము రూపుమాపాలంటే యీ సూర్యుని యొక్క ప్రకాశము అత్యవసరం. బుద్ధిప్రకాశాన్ని మనం అభివృద్ధి గావించుకోవాలి. నామాన్ని ఆధారం చేసుకుని నామిని చేరే

708118610-

లక్ష్యంతో జీవితాన్ని సార్థకం గావించుకోవాలి. ఇలాంటి దివ్యమైన అర్థమును గుర్తించుకొని వర్తించటానికి ప్రయత్నించాలి.

తరించే నిమిత్తమై తనువును ధరించామనే సత్యాన్ని గుర్తించాలి. తనువు శాశ్వతం కాక పోయినప్పటికి తరించుటయే మాత్రము సత్యము. ఏనాటికైనా మనము తరించక తప్పదు. భగవంతుని వరించక తప్పదు. ఈ భ్రమను మనము విసర్జించక తప్పదు. ప్రపంచము యొక్క భ్రమను మర్చిపోవాలి. దేహ భ్రాంతి నశించి పోవాలి. ఆత్మ తత్త్వము నిరంతరము ప్రకాశిస్తూ రావాలి. ఆత్మయే సత్యము, దేహము మృత్యువు. మనస్సు అజ్ఞానము. కనుక

అసతోమా సద్గమయ

తమసోమా జ్యోతిర్గమయ

మృత్యోర్మా అమృతం గమయ

ఈ అసత్యమునుండి సత్యానికి చేర్చమని, మృత్యువునుండి అమృతత్వానికి గొనిపొమ్మని, ఈ చీకటినుండి వెలుతురులో ప్రవేశింప జేయమని మానవుడు కోరుతూ వుండేది. కనుక వదలవలసిన దానిని వదలాలి. తెలుసుకోవలసిన దానిని తెలుసుకోవాలి. చేరవలసిన గమ్యమును చేరాలి. అంతవరకు మనకు శాంతి లభించదు. మనము శాంతిని పొందాలంటే యీ మూడింటి యొక్క రహస్యాన్ని మనము గుర్తించటానికి ప్రయత్నించాలి. కనుక యీనాడు నామసంకీర్తన హృదయాన్ని కదిలించేదిగా, భగవంతుని కదిలించేదిగా వుండాలి. అందరూ కూడను ఏకోన్ముఖులై పోయి భగవంతుని నామాన్ని ఉచ్చరించటానికి ప్రయత్నించండి.